ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

సాధారణ పరిపాలన (అ.గో.-ఎఫ్) శాఖ – శ్రీ పి. శరత్ కుమార్, చార్టెర్డ్ అకౌంటెంట్ మరియు ఫ్రాడ్ ఎగ్జామినర్ గారి సేవలు విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో సలహాదారునిగా పార్ట్ టైమ్ ప్రాతిపదికన 29-03-2019 నుండి మరొక రెండు సంవత్సరాల కాలమునకు పొడిగించుటకు ఉత్తరువులు - జారీ చేయడమైనది.

సాధారణ పరిపాలన (అ.గో.-ఎఫ్) శాఖ

జి.ఓ.ఆర్టి. సంఖ్య:547 **తేదీ :11-03-2019**

ఈ క్రింది వాటిని చదవండి:

1. జి.ఓ.ఆర్టి. సంఖ్య 903, సాధారణ పరిపాలన (పొలిటికల్.సి) శాఖ, తేదీ : 21-04-2017.
2. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అ.ని.శా. డైరెక్టర్ జనరల్ వారి లేఖ సంఖ్య 1772/(1)/ ఎ2/2019, తేదీ: 25-01-2019.

ఉత్తరువు :

పై 2వ నిర్దేశంలో విజయవాడలోని అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు, తమ శాఖలో సలహాదారునిగా శ్రీ పి. శరత్ కుమార్, చార్టెర్డ్ అకౌంటెంట్ మరియు ఫ్రాడ్ ఎగ్జామినర్ గారి సేవల అత్యంత ఆవశ్యకత ఉన్నందున, పై 1వ నిర్దేశంలో జి.ఓ.లో జారీ చేసియున్న ముసుపటి నియమ నిబంధనల ప్రకారం, 29-03-2019 నుండి మరొక రెండు సంవత్సరాల కాలమునకు ఆయన సేవలను పొడిగించ వలెనని ప్రతిపాదించినారు.

2. ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, పై 1వ నిర్దేశంలోని జి.ఓ.లో నిర్ణయించిన నియమ, నిబంధనల ప్రకారం, 29-03-2019 నుండి మరొక రెండు సంవత్సరాల కాలమునకు విజయవాడలోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయంలో సలహాదారునిగా శ్రీ పి. శరత్ కుమార్, చార్టెర్డ్ అకౌంటెంట్ మరియు ఫ్రాడ్ ఎగ్జామినర్ గారి సేవలు పార్ట్ టైమ్ ప్రాతిపదికన కొనసాగించుటకు ప్రభుత్వం నిర్ణయించడమైనది.

3. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు వారు అవసరమైన తదనంతర చర్యలు తీసుకొనవలెను.

4. ఆర్థిక (ఎఫ్ఎంయు-జి.ఏ.డి.-1) శాఖ వారి, 21-02-2019 తేదీగల యు.ఓ.నెం. ఎఫ్ఎంయు0ఎంఐఎస్ సి/175/2019-ఎఫ్ఎంయు-జిఏడి-1 ద్వారా వారి సమ్మతితో ఈ ఉత్తరువు జారీ చేయడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది.)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి(రాజకీయ)

డైరెక్టరు జనరలు,

అవినీతి నిరోధక శాఖ,

ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి.

శ్రీ పి. శరత్ కుమార్, చార్టెర్డ్ అకౌంటెంట్ మరియు ఫ్రాడ్ ఎగ్జామినర్,

సలహాదారుడు, అవినీతి నిరోధక శాఖ కార్యాలయం,

ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి.

(డైరెక్టరు జనరలు, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి ద్వారా)

<u>ప్రతులు :</u>

వేతనాలు మరియు చెల్లింపుల అధికారి, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.

ఖజానా మరియు ఖాతాల శాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.

అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి.

ఆర్థిక (ఎఫ్ఎంయు-జిఏడి-I)/(బడ్జెట్) శాఖ వారికి.

ఎస్.ఎఫ./ఎస్.సి.

//ఉత్తర్వుల మేరకు జారీచేయడమైనది//

విభాగాధికారి(ఎస్.సి.)